క్లుప్తంగా

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయాలి

- చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

బైరెడ్డిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి నిర్వహించ తలపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీ ఎన్.రెడ్డెప్ప పిలుపునిచ్చారు. బైరెడ్డిపల్లిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలను ప్రతిష్టాత్మకంగా క్రీడల నిర్వహణకు పూనుకున్నట్టు చెప్పారు. 15 ఏళ్ల పైబడిన యువతీ యువకులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొని, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. క్రీడల్లో విజయం సాధిస్తే ఉద్యోగావకాశాలు కూడా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన రేపు

సోమల: మండలంలోని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం పర్యటిస్తారని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం, ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఎస్ నడింపల్లె వద్ద నూతన సచివాలయం, 9 గంటలకు ఆవులపల్లె సమీపంలోని సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ, 9.30కు పెద్ద ఉప్పరపల్లెలో రెండు నూతన బస్సు సర్వీసులు,10 గంటలకు పేటూరు పంచాయతీ బోనమందలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తారని తెలియజేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని కోరారు.

ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ముగ్గుల పోటీలు



బహుమతులు ఇస్తున్న నాయకులు

సదుం: మహిళా సంఘ సభ్యులకు రెడ్డివారిపల్లెలో బుధవారం ముగ్గులపోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన జానకి, గీత, పూర్ణకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ విజయానందరెడ్డి, మోహన్‌రెడ్డి, గోపి, మమత, పూర్ణ, లలిత పాల్గొన్నారు.

సామాజిక భద్రత పథకాలపై అవగాహన

బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లెలో బుధవారం జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో కళాజాత బృందం సామాజిక భద్రత పథకాలపై రైతులకు అవగాహన కల్పించింది. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, నగదు రహిత లావాదేవీలపై పాటలు, ఇంద్రజాల ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బైరెడ్డిపల్లె బ్యాంక్ మేనేజర్ సుబ్రమణ్యం, కళాజాత బృందం విజయ్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

రామకుప్పం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కుప్పం పీఈఎస్ ఆస్పత్రి సంయుక్తంగా స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 80 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, 13 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. వీరికి పీఈఎస్ ఆస్పత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సౌమ్య, చైత్ర, అజీజ్, చంద్ర, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎంపిక



శ్రీనివాసులు



శివశంకర్

వి.కోట: మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కుదువగడ్డ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులును అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్, సలహాదారుడిగా గజేంద్రరావు, గౌరవాధ్యక్షులుగా నిర్మల, కోశాధికారిగా కుమార్ ఎంపికైనట్లు యూటీఎఫ్ ఎన్నికల అధికారి ప్రకాష్ చెప్పారు.

అభివృద్ధి చేసిన వారినే ఆదరించండి



లక్ష్మీపురం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్



మల్లానూరులో పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహిస్తున్న భరత్

- హామీలను గాలికొదిలేసేవారిని నమ్మొద్దు
- ఓటుతో పెత్తందారులను తరిమికొట్టండి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్సీ భరత్ పిలుపు

కుప్పం రూరల్: గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలన చూసిన ప్రజలు ఎవరు వాస్తవంగా మేలు, అభివృద్ధి చేశారో గుర్తెరిగి వారినే ఆదరించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కుప్పం మండలం మల్లానూరు, లక్ష్మీపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. రెండు చోట్ల ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక స్థితి కుదేలైన నేపథ్యంలో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి రెండేళ్ల కాలం రాష్ట్రాన్ని, ప్రజలను అతలాకుతలం చేసినా ఆ తర్వాత కేవలం రెండున్నరేళ్లలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరాటంకంగా అమలు చేసిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కరోనా సమయంలో ప్రజలను పట్టించుకోని చంద్రబాబు 14 ఏళ్లు సీ ఎంగా ఏమి చేయలేక, మరోమారు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ఆయన్ను ఎవరూ నమ్మరాదన్నారు. చంద్రబాబు తన సొంత నియోజక వర్గంలో శాశ్వత తాగునీరు అందివ్వలేకపోయారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే కుప్పం నియోజకవర్గం అభివృద్ధి కోట్లాది రూపాయలను కేటాయించారన్నారు. త్వరలో కుప్పానికి హం-ద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తెచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, పార్టీ మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్ మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు వేసి జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికంగా టీడీపీ నాయకులు వచ్చి పసలేని సవాళ్లు విసురుతున్నారని, హామీలు గుప్పిస్తున్నారని, వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కుప్పంలో చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోవు ఎన్నికల్లో వై ఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశ్విని, నాయకులు మణి, సోము, మునిరాజు, జగన్, గణపతి, కుమరేష్, తిమ్మరాయన్, కుట్టి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు అవగాహన'

బైరెడ్డిపల్లి: యుక్త వయస్సులోనే వివాహాలు చేసుకోవాలని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ, ఒక లక్ష్యం నిర్దేశించుకుని చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. నులిపురుగుల నివారణ, రక్తహీనత, పోషకాహార సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే చేతుల శుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాల నేపథ్యంలో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

పుంగనూరు: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. పలు కేసులపై సమీక్షించారు. సిబ్బంది సమస్యలపై ఆరా తీశారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు భేషుగ్గా ఉన్నాయని, బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తున్నారని సీఐ రాఘవరెడ్డి, ఎస్ఐ సుకుమార్, సిబ్బందిని అభినందించారు.

అంగన్‌వాడీల యాప్‌ను రద్దుచేయాలి

పుంగనూరు: అంగన్‌వాడీల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడా గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని రాజకీయ జోక్యంను నివారించాలలన్నారు. ప్రీస్కూల్‌ను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘ నాయకురాళ్లు కల్పన, వీణాకుమారి, అమల, విజయకుమారి,ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు దారి బంద్



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

- పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు

వి.కోట : పొలాలకు వెళ్లే దారిని ఇరు కుటుంబాల వ్యక్తులు మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నామని, దారి కల్పించాలని కోరుతూ బుధవారం పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో తెట్టుబండపల్లె రైతులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల కథనం..గ్రామంలోని ఇరు కుటుంబాలు పలువురు రైతుల పొలాలు, ఆలయాలకు ఉన్న దారిని మూసివేశాయి. తరతరాలుగా తమ అనుభవంలో ఈ దారి ఉందని ఆ కుటుంబాలు పేర్కొన్నాయి. గ్రామస్తులు ఎంతగా చెప్పినా దారి వదిలేదని లేదని భీష్మించుకోవడంతో ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ఇక చేసేదేమీ లేక ఆ ఇరు కుటుంబాలపై పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

జగనన్న వెంటే ముస్లిం మైనారిటీలు



పుంగనూరు: బుక్ లెట్‌లను ఆవిష్కరిస్తున్న ఫక్రుద్దీన్ షరీఫ్, ఆలీంబాషా తదితరులు

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెంటే తామంతా ఉంటామని సీమ జిల్లాల ముస్లిం మైనారిటీల ఇన్‌చార్జి ఫక్రుద్దీన్ షరీఫ్ అన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ ఆలీంబాషాతో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రహమత్ నగర్‌లో నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ప్రధాన వీధిలో మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ పాలనపై ప్రజాభిప్రాయం సేకరించారు. షరీఫ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించి రాజకీయ, సామాజిక అభివృద్ధికి దోహదం చేసిందన్నారు. జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, కౌన్సిలర్లు షాజీదాబేగం, కిజర్ ఖాన్, పార్టీ పట్టణ కన్వీనర్ జయరాం, నాయకులు షామీర్‌బాషా, రమణ, జావిద్, అమ్ముకుట్టి తదితరులు పాల్గొన్నారు.

చంద్రమాకులపల్లెలో..

పుంగనూరు: మండలంలోని చంద్రమాకులపల్లెలోబుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి నిర్వహించారు. సచివాలయంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసి బుక్‌లెట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజాభిప్రాయం సేకరించారు. ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు అవసరమో వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథ్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు చంద్రారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వెళ్లి అభివృద్ధిని చాటిచెబుదాం

చౌడేపల్లె : జగనన్న ప్రభుత్వ పాలనలో ప్రజలు పొందిన మేలును, చేసిన అభివృద్ధినీ ప్రతి ఇంటికీ వెళ్లి చాటిచెప్పాలని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ అంజిబాబు సూచించారు. బుధవారం దుర్గసముద్రం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ సరస్వతమ్మ, పార్టీ ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించి అంజిబాబు మాట్లాడారు. గ్రామంలో లబ్ధి పొందిన వివరాలతో ఏర్పాటు చేసిన ప్రగతి బోర్డును, మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, ఉపసర్పంచ్ కృష్ణంరాజు, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ నవరత్నాలు

సోమల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని సర్పంచులు సౌజన్య, శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి తెలిపారు. బుధవారం మండలంలోని వల్లిగట్ల సచివాలయ పరిధిలో ఎంపీపీ ఈశ్వరయ్య, సీనియర్ నేత గల్లా సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వల్లిగట్ల సచివాలయ పరిధిలో ప్రభుత్వం అభివృద్ధి పనులకు రూ.29.52 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇంత మొత్తంలో నిధులు మంజూరు చేసిన జగనన్నను రాబోవు ఎన్నికల్లోనూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం డిజిటల్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, సచివాలయ కన్వీనర్లు చంద్రబాబు, భాస్కర్ రెడ్డి, రత్నమ్మ అబ్జర్వర్లు బెంగళూరు సాంబయ్య, సుబ్రమణ్యం, యూత్ నేతలు ఆటోప్రసాద్, శ్రీకాంత్, నియోజక వర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ పాలనలో చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం చూసి రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ సురేంద్ర నాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని మంగళంపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేశారు. వారు మాట్లాడుతూ, ప్రతి సంక్షేమ పథకం పార్టీలకతీతంగా నేరుగా వారిఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోందని, తిరిగి ఈపథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌ను మళ్లీ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఇంటింటా పర్యటించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధి గురించి కరప్రత ప్రచారం చేశారు. కార్యక్రమంలో రెడ్డీశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, రాయల్‌మోహన్, మధు, గోవిందరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మునస్వామి, జాఫర్ హుస్సేన్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా పాలన



వి.కోట : మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా పాలన చేస్తోందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఎంపీపీ యువరాజు కోరారు. బుధవారం మండలంలోని చింతమాకులపల్లె పంచాయతీ గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, చింతమాకులపల్లె చిన్న పంచాతీకే రూ.18.19 కోట్లను అభివృద్ధి పనులకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత 25 ఏళ్ల నుంచి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న జాతీయ రహదారి నుంచి చింతమాకుల పల్లె, బీసీ పల్లె పంచాయతీలను కలుపుతూ బీటీ రోడ్డు వేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాల గురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, సర్పంచ్ రామచంద్రప్ప, సింగిల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, భూపతి, మురళి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.











పుంగనూరు : మాట్లాడుతున్న ఎంపీపీ, చౌడేపల్లె: దుర్గసముద్రంలో..., సోమల: వల్లగట్లలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ఎంపీపీ, పులిచెర్ల : మంగళంపేటలో

ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం



సంక్షేమ బావుటా బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఇళ్ల ముంగిటకే వాటి ఫలాలను ఇస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం పలమనేరు మున్సిపాలిటీ టిఎస్ అగ్రహారం సచివాలయ పరిధిలోని బోడిరెడ్డిపల్లె, గద్దూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. 562 గృహాలను సందర్శించారు. వివిధ సంక్షేమ పథకాల రూపేణా ఆయా కుటుబాలు పొందిన లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. తన దృష్టికి గ్రామస్తులు నివేదించిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి యావత్ భారతదేశం మన రాష్ట్రాన్ని చూసేలా చేసిన సమర్థుడైన నేత సీఎం జగనన్న అని పునరుద్ఘాటించారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని, ఆ ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోని సీఎం తీసుకెళ్తున్నారన్నారు. జగనన్నలాంటి నాయకుడు పది కాలాలపాటు సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరంగా దేశంలోనే నంబర్ వన్‌గా ఎదుగుతుందని ధీమాగా చెప్పారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, వైస్ చైర్మన్లు గుల్జార్, రవి, జేసీఎస్ కన్వీనర్ కోదండరామయ్య, పలువురు కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందస్తు ప్రణాళిక

- జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పక్కన స్పెషలాఫీసర్ మధుసూదనరెడ్డి

పుంగనూరు: సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జెడ్పీ సీఈఓ, ఈఆర్వో ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ మధుసూదనరెడ్డి, కమిషనర్ నరసింహ ప్రసాద్, తహసీల్దార్ సీతారామన్‌తో కలిసి నియోజకవర్గంలోని ఆరు మండలాలు, మున్సిపాలిటీ సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో 243 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 24 మంది సెక్టోరల్ అధికారులను నియమించినట్లు చెప్పారు.ఎన్నికలకు సంబంధించి హింసాత్మక పోలింగ్ కేంద్రాలు-వాటి వివరాలు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, ఈవీఎంలు, అవసరమైన సామగ్రి సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.అలాగే ఓటర్ల జాబితాలో మార్పులు-చేర్పులు, తొలగింపులను తప్పిదాలకు తావివ్వకుండా చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా ఎన్నికల విధులు నిర్వహించేలా అధికారులు సమాయాత్తం కావాలన్నారు. ఎలాంటి అనుమానాలు తలెత్తినా తక్షణమే వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు.

షాదీమహల్ నిర్మాణానికి భూమిపూజ



షాదీమహల్ నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

చౌడేపల్లి: మైనారిటీల సౌకర్యార్థం రూ.85 లక్షలతో షాదీ మహల్ నిర్మించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు తెలిపారు. బుధవారం సచివాలయం-3 సమీపంలోని చెడుగుట్లపల్లె మార్గంలో ఎంపీపీ రామమూర్తి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి షాదీమహల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవ చూపి దీని నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. మైనారిటీల అభ్యున్నతికి జగనన్న ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో మైనారిటీలు జగనన్న ప్రభుత్వానికి అండగా నిలిచి పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కోరిన వెంటనే షాదీమహల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని మైనారిటీలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చిత్తూరు పార్లమెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిశోర్‌బాబు, సోమల మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ అల్తాఫ్, ముస్లిం మత పెద్దలు ఖాదర్‌బాషా, వహాబ్, నదీమ్, మస్తాన్‌సాబ్, బాబు, సద్దాం, సయ్యద్‌బాషా, మహమ్మదాలి, బాబాజాన్, ఇస్మాయిల్, ఆలీం తదితరులు పాల్గొన్నారు.

పేడ దిబ్బలు తొలగించండి



పెద్దయల్లకుంట్లలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ కృష్ణవేణి

చౌడేపల్లి: నివాస ప్రాంతాల మధ్య ఉన్న పేడ దిబ్బలు తొలగించాలని ఈఓపీఆర్డీ కృష్ణవేణి కోరారు. మండలంలోని పెద్దయల్లకుంట్లలో కొందరు ఇళ్ల మధ్య పేడ దిబ్బలు దుర్వాసనతోపాటు దోమలు, ఈగల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. పేడ దిబ్బల నుంచి వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో నీటి నిల్వ మూలాన పారిశుధ్యం సమస్యలు ఉత్పన్నమైనట్టు బుధవారం ఆమె గుర్తించారు. నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అవసరమైన ప్రదేశంలో మట్టిని తోలేలా చర్యలు తీసుకున్నారు. పారిశుధ్యం మెరుగు పరిచేందుకు గ్రామస్తులు కూడా సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘురామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు వితరణ



సంస్థ ప్రతినిధులను సత్కరిస్తున్న ఎంఈఓ సాయిలీల

బైరెడ్డిపల్లి: మండలంలోని 72 పాఠశాలల విద్యార్థులకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, జాయిన్ ద డాట్స్ సంస్థల ఆధ్వర్యంలో బుధవారం గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ, తెలుగు సాహిత్యం, సంస్కృతిని తెలుసుకునేందుకు పెద్ద బాలశిక్ష, బొమ్మల భారతం, బొమ్మల రామాయణం, బొమ్మల భాగవతం, హరికిషన్ హాస్యకథలు వంటి పుస్తకాలు అందించడం సంతోషదాయకమన్నారు. అనంతరం తెలుగు సాహిత్య, సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు, జాయిన్ ద డాట్స్ సంస్థ ప్రతినిధి ధనంజయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 సుబ్రమణ్యం, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నక్షత్ర వనంలో ప్రత్యేక పూజలు



ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్, ఈఓ

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ నక్షత్ర వనంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి వెళ్లే 100 అడుగుల రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు. అనంతరం 2023 వార్షిక బ్రహ్మోత్సవాలు విజయంతంగా నిర్వహించిన ఆలయ అధికారులకు, అర్చకులకు, వేదపండితులకు, సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఆలయ ఆవరణలోని నక్షత్ర వనంలో ఉసిరి చెట్లకు పూజలు చేసి, అందరికీ కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాణిపాక సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, నాయకులు రవి, సుధీర్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.